www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 12 జులై 2023

5



ఉపాధి కోర్సులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఆలమూరు

నిరుద్యోగ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉపాధి కల్పించేందుకు వీలుగా ప్రవేశ పెట్టిన కోర్సులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు మండల మహిళ సమాఖ్య ఏపిఎం ఎ.ధనరాజు తెలిపారు. మంగళవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ జెఎన్టియు ఇంజినీరింగ్ కళాశాలలో సీడాప్ ప్రోగ్రాం ద్వారా ఆటో మోటివ్, ఆటో మేషన్ అండ్ ఆటో బోటిక్ ఇంజినీర్తో పాటు ఎంబెడెడ్ ప్రొడక్ట్ డిజైనర్ విభాగాల్లో మూడు నెలల పాటు శిక్షణను ఇవ్వనున్నారన్నారు. అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 13 నుంచి ప్రారంభమయ్యే శిక్షణ తరగతులకుహాజరు కావాలన్నారు. వివరాలకు సమీప మండల మహిళ సమాఖ్య అధికారులను సంప్రదించాలన్నారు.శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయం, యూనిఫాం, శిక్షణ మెటీరియల్ అందించనున్నారన్నారు.

కార్పొరేట్‌కు ప్రభుత్వ సంస్థల ధారాదత్తం

- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు
- 2వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజాధనంతో ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కేంద్రం ధారాదత్తం చేస్తోందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు అన్నారు. ఐసిడిఎస్ కి బడ్జెట్ పెంచాలని అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనం పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గత 36 గంటలుగా అంగన్ ధర్నా చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి మంగళవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ ధర్నాను జయప్రదం చేసిన కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు మాట్లాడుతూ అంగన్ వాడి కార్మికులు గౌరవ కార్మికులు కాదని సాదా సీదా కార్మికులని ఈ కార్మికుల కూడా కోర్కెలు తీర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉంటే ఏమిటి లేకపోతే ఏంటని విమర్శించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఇద్దరు కోసమే పని చేస్తున్నారని ఆ ఇద్దరూ అదాని, అంబానీ మాత్రమేనని విమర్శించారు. కనీస వేతనం ఇవ్వమని అడుగుతుంటే రోజుకు రూ.178 ఇచ్చి వీరందరూ ఉన్నతంగా బతుకుతున్నారని మోడీ అంటున్నారని చాలా నీచమైన ఆలోచనని అన్నారు. దేశ సంపదను అదాని, అంబానీలకు దోచిపెట్టడానికే ఉన్నారు తప్ప దేశంలో ఉన్న ప్రజలు, రైతులు, కార్మికులు కోసం పట్టించుకోవడంలేదని విమర్శించారు. తెలుగుదేశం, వైసిపి, జనసేన పార్టీలు ముగ్గురు ఇక్కడ తిట్టుకుంటున్నప్పటికీ ఈ మూడు పార్టీలు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏది చెబితే అది అమలు చేస్తున్నారని మండిపడ్డారు. సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, మాట్లాడుతూ కేరళ ప్రభుత్వంలో కార్మిక వర్గాన్ని అధిక వేతనాలు ఇచ్చి పని ఒత్తిడి లేకుండా చేస్తుంటే ఈ రాష్ట్రంలో అనేక యాప్‌లు తీసుకొచ్చి అంగన్వాడీ కార్యకర్తలను ఇబ్బందులు గురిచేస్తున్నారని మండిపడ్డారు. కేరళలో ఇచ్చినప్పుడు మన రాష్ట్రంలో జీతాలు ఎందుకు పెంచరని విమర్శించారు. రాబోయే రోజుల్లో జీతాలు పెంచుతావా లేదో తేల్చుకోవాలని మేము కూడా తాడో పేడో తేల్చుకునే సమయం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సకిలే సూర్యనారాయణ, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పరంధామయ్య ఆశా వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు ఏస్తేరు రాణి, ఈశ్వరి, 108 ఉద్యోగ సంఘం నాయకులు ఎం. శ్రీనివాస్ నరేంద్ర సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గాప్రసాద్, నూకల బలరాం, కె.కృష్ణవేణి, మండపేట నాయకులు లావరాజు, నరేంద్ర,మోహన్ రావు,ప్రాజెక్టు అధ్యక్షులు కార్యదర్శులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న అంగన్‌వాడీలు



అంగన్‌వాడీలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎవి.నాగేశ్వరరావు



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు



నిరసం శిబిరం వద్దే భోజనం చేస్తున్న అంగన్‌వాడీలు

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

గ్రామాల్లో నివసించే వారికి అక్కడికక్కడే వారికి కావలసిన ధవపత్రాలు పొందే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూవినియోగించుకోవాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మంగళవారం మంత్రి జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం మండలం కందులు పాలెం సచివాలయం పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే పలు అవస్థలు పడే వారని సిఎం జగన్ రెడ్డి గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను జగనన్న సురక్షతో సేవలు ఇంటి వద్దకేఅందుతున్నాయని తెలిపారు. అత్యవసరపరిస్థితుల్లో తమకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందడానికి వీలుగా జగనన్న సురక్ష కార్యక్రమం దోహద పడుతుందని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు ధ్రువపత్రాలు కావలసిన వారికి అక్కడికక్కడే వాటిని అందించారు. నెలపర్తిపాడు గ్రామం లో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని మార్కెట్ కమిటీ ఛైర్మన్ పండు గోవిందరాజు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న మంత్రి వేణు

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం లో భాగంగా సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారి సమావేశ మందిరంలో డెంగీ, చికెన్ గునియా, టైఫాయిడ్ వ్యాధుల నియంత్రణపై కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య కార్య క్రమాలు, డ్రైనేజీల్లో పూడికతీత వంటి అంశాలలో జిల్లా పంచాయతీ అధికారులు పురపాలక సంఘ అధికారులు ప్రత్యేక చొరవ చూపి దోమల వ్యాప్తి కాకుండా నివారణ చర్యలను పటిష్టంగా వించాలన్నారు. శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని ఎఎన్ఎంలు, ఆశలు గ్రామ స్తులతో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ ఎం.దుర్గారావు దొర, డాక్టర్ సుమలత, అదనపు డిఎంహెచ్ఒ భరతలక్ష్మి, డిపిఒ వి.కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్లు విఐపి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అమృత్ సరోవర్ చెరువు పరిశీలన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

జల శక్తి అభియాన్ ద్వారా ఉపాధి హామీ చట్టంలో భాగంగా అభివృద్ధి చేసిన గొల్లవిల్లి యల్లారమ్మ చెరువును డ్వామా పీడీ ఎన్.మధుసూదన్ మంగళవారం పరిశీలించారు. చెరువు అభివృద్ధి పనులు పట్ల ఆయన సంతప్తిని వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా జాతీయ జెండా ను ఎగురవేసేందుకు చెరువు గట్టుపై ఏర్పాటుచేసిన జెండా దిమ్మ, ఉపాధి హామీ చట్టం ద్వారా చెరువు అభివృద్ధి వివరాలు తెలిపే బోర్డును ఆయన పరిశీలించారు. పీడీ వెంట ఉపాధి ఎపిఒ, వి.రాజామణి, టిఎలు ఎం.దేవి పార్వతి, నాని, సిబ్బంది ఉన్నారు.



పరిశీలిస్తున్న డ్వామా పీడీ మధుసూదన్

ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-రాజోలు


ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ 72 వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం రాజోలు యూనియన్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. డిపో అధ్యక్షులు కెహెచ్.రావు అధ్యక్షత జరిగిన ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి జి.చిరంజీవి, విశిష్ట అతిథిగా జిల్లా ఉపాధ్యక్షురాలు జి. అనంతలక్ష్మి పాల్గొన్నారు. యూనియన్ పతాకాన్ని కెహెచ్.రావు ఆవిష్కరించారు. చిరంజీవి మాట్లాడుతూ కార్మిక సంక్షేమం కోసం యూనియన్ చేసిన పోరాటాలు, సాధించిన ఫలితాల గురించి వివరించారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఎమ్ఎస్అర్.మూర్తి, సంఘగౌరవ అధ్యక్షులు ఎమ్ఎ.రావు. వర్కింగు ప్రెసిడెంటు పివి.బాబు, గ్యారేజి కార్యదర్శి పిఎస్‌పి రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండలంలో 33/11 కెవి.సబ్ స్టేషన్లో 33 కెవి కాట్రేనికోన ఫీడర్ మరియు 11 కెవి ఎపిబిఎంసి ఫీడర్ ట్రీ ట్రిమ్మింగ్ మరియు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం వంటి పనులు నిమిత్తం బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు, అమలాపుర ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రవి కుమార్ మంగళవారం తెలిపారు. కాట్రేనికోన, నడవపల్లి, గద్దెనపల్లి, కొప్పికుంట, దొంతుకుర్రు, పండి పల్లం, కందికుప్ప, పల్లంకుర్రు గ్రామాలకు విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కార్టూ'నిజం'



మీరు పార్టీ నాయకునిగా కన్నా..
సినీ హీరోగా పని చేస్తారేమోనని ఇతన్ని
తీసుకొచ్చా సార్..!!

పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్

పలుచోట్ల వాలంటీర్ల నిరసన

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు మాయమయ్యారని, అందుకు వాలంటీర్లే కారణమంటూ జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై జిల్లాలో వలంటీర్లు మంగళవారం నిరసన తెలిపారు. వివరాలు ఇవి..

మండపేట వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలకు పాల్పడిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మండపేట నియోజకవర్గ వాలంటీర్లు డిమాండ్ చేశారు. ఇటీవల ఓ సభలో పవన్ కళ్యాణ్ వలంటీర్ల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యానాలు చేశారంటూ మంగళవారం మండపేట పట్టణంలో వాలంటీర్లంతా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పవన్ పై కేసు నమోదు చేయాలని కోరుతూ మండపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశార. **కాట్రేనికోన** జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాన్ తమను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణలు చెప్పాలంటూ కాట్రేనికోనలో వాలంటీర్లు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం తహసిల్దార్ సత్యనారాయణ కు వినతి పత్రం అందజేశారు. గేట్ సెంటర్ సెంటర్లో వాలంటీర్లు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ పవన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండగా అటుగా వెళుతున్న జనసేన వీర మహిళ గిడ్డి రత్నశ్రీ అడ్డగించడంతో వాలంటీర్లకు ఆమెకు వాగ్వాదం చోటుచేసుకుంది. వెంటనే స్థానిక ఎస్ఐ టి. శ్రీనివాస్, వైసిపి నాయకులు ఇద్దరికీ నచ్చజెప్పడంతో గొడవ సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు వడ్డీ దుర్గారావు, పాము శ్రీనివాస్, సత్తిబాబు, నాగబాబు, తదితర వందలాది మంది వాలంటీర్లు నిర్వహించిన నిరసన కార్యక్రమానికి స్థానిక వైసిపి నాయకులు మద్దతు తెలియజేశారు. మద్దతు తెలిపిన వారిలో జెడ్‌పిటిసి సభ్యుడు నేల కిషోర్ కుమార్, వైసిపి మండల కన్వీనర్ నల్ల నర్సింహమూర్తి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సంసాని నాగేశ్వరరావు, సర్పంచ్ ల సమైక్య మండల అధ్యక్షులు గంటి వెంకట సుధాకర్ తదితరులు ఉన్నారు. **అమలాపురం రూరల్** పేరూరు గ్రామ వాలంటీర్లు తమపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు ఆ గ్రామ సర్పంచ్ దాసరి అరుణ డేవిడ్ అధ్వర్యంలో నిరసన తెలియజేశారు. పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ చొల్లంగి సుబ్బురామన్, వైసిపి నాయకులు యిళ్ళ ఏడుకొండలు, మాజీ ఎంపిటిసి సభ్యులు దాసరి డేవిడ్, పేరూరు సచివాలయ కన్వీనర్లు ప్రసాద్, కష్ణవేణి శ్రీనివాస్, రాజేంద్ర,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



పేరూరుల జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న వాలంటీర్



కాట్రేనికోనలో వినతిపత్రం అందజేస్తున్న వాలంటీర్లు

పలుచోట్ల 'యువగళానికి' సంఘీభావం

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలో మంగళవారం ఆపార్టీ శ్రేణులు సంఘీభావయాత్రలు చేశారు.

రావులపాలెం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో రావులపాలెంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు 'యువగళం'కు సంఘీభావంగా పాదయాత్ర మంగళవారం నిర్వహించారు. సత్యానందరావు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర రాష్ట్రంలో చరిత్రను సృష్టిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల, నియోజకవర్గ టిడిపి నాయకులు, తెలుగురైతు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర తో రాష్ట్రంలో ప్రజా చైతన్యం వచ్చిందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. రాజోలు, పి గన్నవరం నియోజకవర్గ నాయకులు మాజీమంత్రి గొల్లపల్లితో పాటటు జెడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు, పార్లమెంట్ ఇంచార్జి గంటి హరీష్ మాధుర్ లు కలసిమంగళవారం పాశర్లపూడి కొండాలమ్మ చింత నుండి మామిడికుదురులో అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో డొక్కా నాథ్‌బాబు, మొల్లేటి శ్రీనివాస్, సూద బాబ్జి, బోనం బాబు, మద్దాల నాగబాబు తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కాట్రేనికోనలో చేపట్టిన సంఘీభావ యాత్రలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇంఛార్జ్ దాట్ల సుబ్బరాజు, మాజీ ఎంఎల్‌ఎ చెల్లి వివేకానంద, పార్టీ నాయకులు నాగిడి నాగేశ్వరరావు చెల్లి అశోక్, నడింపల్లి సుబ్బరాజు, సర్పంచులు చెల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు. **మండపేట** లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చేపట్టి 2వేల కి.మీ పూర్తి చేసుకున్న సందర్భంగామండపేట పట్టణంలో ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, పట్టణ టి డిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయం నుంచి కలువ పువ్వు సెంటర్, ఎన్టీఆర్ సెంటర్ మీదుగా ఈ పాదయాత్ర సాగింది. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, వాకచార్ల గుప్తా, బండి గోవిందు, వాసా రవికిరణ్, షేక్ ఇబ్రహీం పాల్గొన్నారు. **రామచంద్రపురం** నియోజకవర్గం టిడిపి ఇన్ చార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం అధ్వర్యంలో యువగళం పాదయాత్ర కు మద్దతుగా సంఘీభావ యాత్ర నిర్వహించారు. పట్టణం సుమారు5కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కల రిశ్వంత్ రాయ్, తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షులు చింతపల్లి అర్జున్ , యువత నియోజకవర్గ ప్రధానకార్యదర్శి వల్లు మురళి, మండలాల యువత అధ్యక్షులు ఖండవల్లి విజయరాజు తదితరులు పాల్గొన్నారు.



పాశర్లపూడి నుంచి మామిడికుదురు వరకు టిడిపి నాయకుల పాదయాత్ర



రావులపాలెంలో జరిగిన యాత్రలో పాల్గొన్న బండారు సత్యానందరావు, నాయకులు

జనాభా నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-కొత్తపేట

విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో మంగళవారం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ జువాలజీ మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా నియంత్రణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కెపి.రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి జనాభా నియంత్రణ దినోత్సవం గురించి వివరించారు. ఈ అవగాహన సదస్సు అనంతరం విద్యార్థులు మరియు అధ్యాపకుల తో కళాశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు రాలి నిర్వహిస్తూ 'ఇద్దరు వద్దు ఒకరు ముద్దు' , ఆడ మగ తేడా వద్దు జనాభా నియంత్రణ ముద్దు" అని నినాదాలు చేశారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి ఎస్ అరుణ్ కుమార్, ఎకనామిక్స్ హెచ్ఒడి టి.రమాదేవి, జువాలజీ అధ్యాపకులు బి.విజయ్ కుమార్, పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు, ఆంగ్ల అధ్యాపకురాలు ఎ.దీపిక దేవి తదితరులు పాల్గొన్నారు.

న్యాయం కోసం దళితుల ఎదురుచూపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కాజులూరు మండలంలోని గొల్లపాలెం గ్రామంలో ఇద్దరు దళిత యువకుల హత్య జరిగి మూడు నెలలు కావస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్రాక్షారామలోని గుర్రాల పరంజ్యోతి గ్రంథాలయంలో రైతు కూలీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాధితులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయ కులు చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గొల్లపాలెంలో దళిత యువకులు తాతపూడి మహేష్, నేదురుమల్లి శివ కుమార్ ఏప్రిల్లో డీజిల్ ట్యాంకులో అనుమానాస్పదంగా మృతి చెందారని అన్నారు. ఈ ఘటనజరిగి మూడు నెలలు కావస్తున్నా బాధితులకు న్యాయం జరగలేదని తెలిపారు. ఈ కేసును సిఐడి కి బదిలీ చేయాలని పోస్ట్‌మార్టం రిపోర్ట్ బయటపెట్టాలని, దళితులకు ప్రభుత్వం నుంచి రూ.25 లక్షల చొప్పున సాయం అందించాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు సిద్ధు, అరుణోదయ సాంస్కృత మండలి జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకం, తదితరులు పాల్గొన్నారు.

నిందితుల అరెస్ట్‌కుడిమాండ్

తమ కుమారుడు మృతి చెందింది మూడు నెలలు అయిందని కనీసం పలకరించే వాళ్లే లేరని తాతపూడి మహేష్ తండ్రి తాతపూడి అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తమ కుమారుడు అనుమానాస్పదంగా మృతి చెందిన 15 రోజుల తర్వాత మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ పలకరించి వెళ్లిపోయారని అన్నారు. అధికారులు స్పందించి నిందితులను అరెస్ట్‌చేసి దళితులకు న్యాయం చేయాలన్నారు.




మిథున్ రెడ్డిని సత్కరిస్తున్న జయరామ్‌రెడ్డి

ఎంపీ మిథున్‌రెడ్డిని కలిసిన జయరామ్‌రెడ్డి

ప్రజాశక్తి -మండపేట

ఉభయగోదావరి జిల్లాల పర్యటనలో భాగంగా రాజమహేంద్రవరం వచ్చిన రాజంపేట ఎంపీ, ఉభయగోదావరి జిల్లాల రీజినల్‌కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని షెల్టన్ హోటల్‌లో మండపేట వైసిపి యువజన విభాగనాయకులు అర్తమూరుకు గ్రామానికి చెందిన చిర్ల జయరామ్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మిథున్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి మండపేట నియోజకవర్గ పార్టీ పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. రాబోయే ఎన్నికలకు పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మన్ షర్మిలారెడ్డి ఉన్నారు.



విజేతలను అభినందిస్తున్న ఎస్ఐ శివప్రసాద్

కుంగ్‌ఫూ విజేతలకు అభినందన

ప్రజాశక్తి-ఆలమూరు

ఇటీవల రాజమహేంద్రవరంలో ఎస్ఎం కుంగ్‌ఫూ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ నేషనల్ లెవెల్ కుంగ్ ఫూ పోటీల్లో మండలానికి చెందిన విద్యార్థులు సత్తాచాటారని మాస్టర్ కె.సత్తిబాబు తెలిపారు. దీంతో మంగళవారం ఎస్ఐ ఎస్.శివ ప్రసాద్‌ను విజేతలు కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వారిని అభినందించారు. ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ దేశానికే మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విజేతలను మండలానికి పలువురు ప్రముఖులు అభినందించారు.

'మోడరన్ ' విద్యార్థుల రక్తదానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

జనాభా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని మోడ్రన్ కళాశాల విద్యార్థులు 70 మంది రక్తదానం చేశారు. మోడరన్ అధినేత లయన్ జి.వి.రావు 70వ పుట్టినరోజు సందర్భంగా ఆయన పిలుపు మేరకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రెడ్ క్రాస్ సహకారంతో మోడరన్ స్టాఫ్, విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ఛైర్మన్ వై.డి.రామారావు, మోడరన్ ఎన్ఎస్ఎస్ యూనిట్స్ కో-ఆర్డినేటర్ జి.మాణిక్యం, ఎన్.ఎస్.ఎస్ సభ్యులు,మోడరన్ స్టాఫ్,విద్యార్థులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

నేరాలు ఘోరాలు


వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి

22 కిలోల గంజాయి పట్టివేత
ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి-అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు గంజాయి చేరవేస్తున్నారనే సమాచారంతో ప్రత్యేక నిఘా ఉంచి అయిదుగురిని అరెస్ట్ చేసి 22 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి శ్రీధర్ తెలిపారు. మంగళవారం ఎస్‌పి కార్యాలయం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు 133 మంది గంజాయి సరఫరా చేసే, తాగే వ్యక్తులను అరెస్ట్ చేశామన్నారు. ప్రధాన నిందితులపై గంజాయి షీట్స్ ఓపెన్ చేస్తామని చెప్పాఉ. ఎవరైనా ఇలాంటి సంఘటనలపై సమాచారం ఇస్తే రూ.50 వేలు రివార్డు అందిస్తామన్నారు. పెదపూడి మండలం చింతల లాకులకు చెందిన వాసంశెట్టి బన్నీ, కాకినాడ టౌన్, కొండయ్యపాలెంకు చెందిన మర్రెడ్డి దినేశ్వరరావు, రామచంద్రపురం మండలం పెదతాళ్లపొలం గ్రామానికి చెందిన కొప్పిశెట్టి సత్యనారాయణ, ప్రత్తిపాడు మండలం బావురువాకకు చెందిన కించు అప్పారావు, పిఠాపురం టౌన్ అగ్రహానికి చెందిన సంఘటాల రాజేష్‌ను అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు.

బాలుని అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని ప్రముఖ ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి బాలుడు అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిడదవోలు మండలం అట్లపాడుకు చెందిన ముప్పిడి గౌతమ్ వేలివెన్ను శశి స్కూల్లో పదో తరగతి చదువుతున్నాడు. సోమవారం పాఠశాల ముగిసిన అనంతరం ఇంటికి చేరుకోకపోవడంతో తల్లిదండ్రులు ముప్పిడి ప్రసన్నకుమార్, మణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ కె.రామారావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-మండపేట

స్థానిక వీరభద్రపురం రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి. కడియం మండలం జేగురుపాడుకు చెందిన కాకాడ అనిల్, బత్తిన చిట్టిబాబు (25) బైకుపై రామచంద్రపురం రోడ్డు మీదుగా అతివేగంగా నడుపుతూ హఠాత్తుగా బ్రేక్ వేశాడు. దీంతో వెనక కూర్చొన్న చిట్టిబాబు ఎగిరి కింద పడ్డాడు. తలకు బలమైన గాయం కాగా అక్కడిక్కడే మృతి చెందాడు. టౌన్ ఎస్‌ఐ మద్దాల అశోక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైనతేయ గోదావరిలో యువకుని మృతదేహం

ప్రజాశక్తి -మామిడికుదురు

పెదపట్నం వైనతేయ గోదావరిలో యువకుడు మృతదేహం మంగళవారం లభ్యమయింది. అదే గ్రామానికి చెందిన కడలి రమేష్‌దిగా స్థానికులు పోలీసులు గుర్తించారు. ముందు రోజునుండి రమేష్ కనిపించకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబికులు గాలించగా గోదావరి నదిలో అతడి మృతదేహం లభ్యమైనది. అతడికి భార్య ఉన్నారు. సోమవారం రాత్రి బహిర్భూమికి అని బైటకి వెళ్లి ప్రమాదవశాత్తు గోదావరిలో పడి మరణించి ఉంటారని అంటున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు నగరం ఎస్‌ఐ షేక్ జానీ బాషా తెలిపారు.


స్వాధీనం చేసుకున్న బియ్యంతో అధికారులు

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని కేశవరం గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 42 బ్యాగుల పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్, సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారి కె.కుమార్, ఎంఎస్ఒ సుబ్బరాజు మాట్లాడుతూ స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులు నేపథ్యంలో తనిఖీలు చేపట్టగా అక్రమంగా నిల్వ ఉంచిన రెండు టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించామన్నారు. బియ్యాన్ని నిల్వచేసిన కూసు సత్యనారాయణ 6 ఎ కేసు నమోదు చేశారు.

చైల్డ్‌లైన్‌కు పిల్లల అప్పగింత

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

భర్త నిరాదరణకు గురవడంతో బిడ్డలతో కలిసి ఒక మహిళ రైల్వే స్టేషన్‌లో భిక్షాటన సాగిస్తుండగా పిల్లలను మంగళవారం సామర్లకోట రైల్వే పోలీసులు చైల్డ్ వెల్ఫేర్ లైన్‌కు అప్పగించినట్లు ఆర్‌పిఎఫ్ ఎస్‌ఐ బి.లోవరాజు తెలిపారు. ఏలేశ్వరానికి చెందిన మహిళ భర్త వదిలేయడంతో ముగ్గురు పిల్లలను పోషించుకునేందుకు భిక్షాటన చేస్తున్నట్లు తెలిపారు.

కాకినాడ పోర్ట్‌లో భద్రత కట్టుదిట్టం

ప్రజాశక్తి-కాకినాడ

మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా పోర్టులో భద్రత మరింత కట్టుదిట్టం చేసినట్లు ఎస్‌పిఎఫ్ కమాండెంట్ డాక్టర్ కొండా నరసింహారావు తెలిపారు. ప్రత్యేక రక్షణ దళం విధులు నిర్వహిస్తున్న ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాసు, ఎంకరేజ్ పోర్ట్ సిఐ జి.శ్రీధర్‌ను పోర్ట్‌లో భద్రతా చర్యలపై ఆరా తీశారు. సిబ్బందికి ఎప్పటికప్పుడు భద్రతా అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కమాండెంట్ నరసింహారావును పోర్ట్ అధికారి ధర్మశాస్త్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య, ఎస్‌టిఐఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వక్రీకరణ

ప్రజాశక్తి-కాకినాడ

జనసేన అధినేత పవన్ కల్యాణ్ వాలంటీర్ల వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలను వైసిపి నేతలు, మంత్రులు, ఎంఎల్‌ఎలు వక్రీకరించారని జనసేన పార్టీ పిఎసి సభ్యుడు పంతం నానాజీ అన్నారు. మంగళవారం స్థానిక గోదారిగుంటలోని ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ కొంతమంది వాలంటీర్లు ఇళ్ల నుంచి సేకరించిన డేటా దుర్వినియోగం చేస్తున్నారని మాత్రమే పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు తప్ప వాలంటరీ వ్యవస్థను విమర్శించలేదన్నారు. మొదట వాలంటరీ వ్యవస్థను విమర్శించింది వైసిపి మంత్రులు, ఎమ్మెల్యే లేనన్నారు. ఉద్యోగులపై నమ్మకం లేకనే వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. పవన్ చేసిన వ్యాఖ్యలపై పది రోజుల్లో వివరణ ఇవ్వాలని మహిళా కమిషన్ కోరిందని, తప్పిపోయిన 14 వేల మంది మహిళలు ఇంటికి వెళ్ళి వివరాలు సేకరించండని సూచించారు. తర్వాత కమిషన్ ఇచ్చిన నోటీసుకు సమాధానం ఇస్తామరన్నారు. పవన్ వాలంటీర్ల వ్యవస్థను ఏనాడు కించపరచలేదని వారిపై ఆయనకు అపార గౌరవం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు పుల్లా శ్రీరాములు, పుల్లా శ్రీను, మురళి, వీరబాబు, చంటి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు అధిక సంఖ్యలో పెంచాలి

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలో ఉపాధి హామీ పనులు అధిక సంఖ్యలో పెంచాలని జిల్లా నీటి యాజమాన్య పథక సంచాలకులు అడపా వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం గండేపల్లి మండలం పి.నాయకంపల్లిలో హార్టికల్చర్ రైతు మలిరెడ్డి గంగాభవాని వారి పొలమును పరిశీలించి తగుసూచనలు సలహాలు ఇచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి మండల అధికారి గంగాభవాని ఆధ్వర్యంలో సిబ్బందితో సమావేశం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఉపాధి పనులు అధిక సంఖ్యలో పెరిగేలా చూడాలని, దానికి క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ కషి చేయాలి అన్నారు. గ్రామాల వారీగా సర్వే చేసి, పనులు గుర్తించి, పనులు జరిగేలా చూడాలని, అనంతరం మిగిలిన వారికి జాబ్ కార్డులు ఇవ్వడం ద్వారా మరింత పనులు వేగవంతం అయ్యేందుకు సహకారాలు ఆధార్‌కు సీడింగ్ మరియు బ్యాంకులో ఎన్‌పిసిఐ లింక్ ప్రతి వేతనదారునికీ చేయించాలని సూచించారు. ఎపిఒ గంగాభవాని, ఇసి రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞానదాయకంగా అధ్యాపకుల శిక్షణ

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బూట్ సారథ్యంలో ఐదు రోజులపాటు నిర్వహించిన అధ్యాపకుల అభివద్ధి కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ప్రస్తుతం శరవేగంగా అభివద్ధి చెందుతున్న సాఫ్ట్వేర్ రంగంలో మెలకువలను అర్థం చేసుకోవడానికి ఇన్ఫోసిస్‌కు చెందిన కోడింగ్ నిపుణులు మీనాక్షి, గిరిజ, సంజయ్ జీస్లిన్ ఎంతో చక్కటి ఉదాహరణలతో అర్థవంతంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలేజీలకు సంబంధించిన సుమారు 196 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. అధ్యాపకులు ఎన్నో సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అధ్యాపకులు మొదటి దశలోనే ఈ అంశంపై సర్టిఫికేషన్ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్స్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, విభాగాధిపతి డాక్టర్ ఎ.వానతి, కో ఆర్డినేటర్ డాక్టర్ కె.స్వరూప, అధ్యాపకులు, ఇతర కళాశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తమూలపేటలో గడప గడపకూ..

ప్రజాశక్తి-యుకెపి

కొత్త మూలపేటలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పిఠాపురం ఎంఎల్‌ఎ పెండెం దొరబాబు పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ముందుకు సాగారు. గ్రామానికి చెందిన కనకాల సత్యనారాయణ తన కుమారుడు కరోనా కరోనా సమయంలో మృతి చెందాడని, ప్రభుత్వం నుంచి సాయం అందలేదని తెలిపారు. దీంతో ఎంఎల్‌ఎ స్పందించి తక్షణమే సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారే సుధా శ్రీనివాస్, ఆనాల సుదర్శన్, అమరవల్లి సర్పంచ్ పులి జయబాబు, వడ్డే నాగమణి, దావీదు, కాపు రెడ్డి పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

వన్నె చింతలపూడి స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేసి గ్రావిల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పినిపే శ్రీకాంత్ కు స్థానిక యువకుడు భీమమహేష్ విన్నవించాడు. మంగళవారం కార్యక్రమంలో భాగంగా మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్ వన్నె చింతలపూడి అంబేద్కర్ నగర్‌లో పర్యటించారు. అంబేద్కర్ నగర్ పర్యటనలో భాగంగా తమ సమస్యలు పరిష్కరించాలని పరమట భీమా మహేష్ వినతిపత్రం అందజేశారు.


వినతిపత్రం ఇస్తున్న భీమా మహేష్

వార్డుల్లో సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-మండపేట

పట్టణ పరిధిలోని ఐదవ వార్డులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెరుగైన పారిశుధ్య నిర్వహణ, వార్డు సమస్యల పరిష్కారానికి కషి చేస్తున్నామన్నారు. చెత్త తరలింపు, డ్రెయిన్ల క్లీనింగ్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఇంట్లోనూ ఆరుబయట పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చుట్టు పక్కల ఎవరికైనా జ్వరం ఇతర అనారోగ్య పరిస్థితులు తలెత్తితే వలంటీర్లకు తెలపాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శెట్టి కల్యాణి, మారిశెట్టి సత్యనారాయణ, వైసిపి టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, మొండి మురళి, పెంకే గంగాధరం పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేస్తా

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

సిఎం జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రిని చేసేందుకు నియోజవర్గ వ్యాప్తంగా తిరుగుతూ పార్టీని పటిష్ట పరుస్తామని మాజీ మంత్రి తోట నరసింహం అన్నారు. జగ్గంపేట మండలం మన్యంవారిపాలెంలో మంగళవారం తన అనుచరులతో కలిసి ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ గతంలో జగ్గంపేట నియోజకవర్గానికి అనేక సేవలు అందించామని, నియోజకవర్గంలోని ప్రజలందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నానన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో నరసింహం కుమారుడు తోట రామ్‌జీ, అత్తలూరి సాయిబాబు, రామకుర్తి మూర్తి, ఎస్‌ఎ.గఫూర్, తులా రాము ఉన్నారు.

డయల్ యువర్ ఎస్‌పికి 19 వినతులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న డయల్ యువర్ ఎస్‌పి కార్యక్రమంలో మొత్తం 19 ఫిర్యాదులు వచ్చినట్టు ఎస్‌పి సతీష్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి కాలర్‌తో వారి సమస్యను వివరంగా అడిగి తెలుసుకున్న ఎస్‌పి నిర్ణీత వ్యవధిలో వారి సమస్య పరిష్కారం అయ్యేలా జిల్లా పోలీసు కార్యాలయం నుంచి సంబధిత పోలీసు అధికారులను సమన్వయం చేస్తున్నామన్నారు. నాలుగు వారాల క్రితం ప్రారంభించిన డయల్ యువర్ ఎస్‌పి కార్యక్రమం ద్వారా గత మూడు వారాల్లో అందిన 48 ఫిర్యాదుల్లో 22 ఫిర్యాదులను సంబధిత పోలీస్ స్టేషన్ల అధికారులు పరిష్కరించినట్టు చెప్పారు. డయల్ యవర్ ఎస్‌పి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు.

కుక్క కాటుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

అమీనాబాద్ గ్రామంలో కుక్కలు అధికమవడంతో గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గ్రామంలో కుక్కలు అధికంగా ఉన్న పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఏప్రిల్ నెలలో విడతల వారీగా 14 మంది కుక్కకాటు గురయ్యారు. కుక్క కాటుకు గురైన గంటా భానుయ్య ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతు మంగళవారం మృతి చెందారు. ఆయనను కరిచిన కుక్క మరో 13 మందిని కరిచింది. వారు కూడా స్థానిక కొత్తపల్లి పిహెచ్‌సిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని కొత్తపల్లి వైద్యులు డాక్టర్ మౌనిక తెలిపారు. అవసరమైన మేరకు కాకినాడ నుండి మెరుగైన వైద్యం అందించినందుకు వైద్యులు వస్తారని తెలిపారు.

దుర్గంధంగా మారిన రైతు బజార్

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ గాంధీ నగర్‌లో ఉన్న రైతు బజార్ చెత్తతో నిండి దుర్గంధ భరితంగా మారింది. ఆ రైతు బజార్లో రోజువారీ చెత్త వర్షాలకు కుళ్లిపోవడంతో దుర్వాసన వస్తోంది. ఆ ప్రాంతం అంతా దుర్గంధభరితంగా మారింది. దీనిపై నగరపాలక ప్రజారోగ్య శాఖ అధికారులు దృష్టి సారించాలి. లేని పక్షంలో అక్కడకు చేరే చెత్త, చెదారం వల్ల రోగాలు పాలయ్యే అవకాశం ఉందని పలువురు బజారుకు వచ్చే వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కుల వృత్తులకు ప్రోత్సాహం కరువు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వైసిపి ప్రభుత్వంలో కులవత్తులకు ప్రోత్సాహం కరువైందని టిడిపి రాష్ట్ర గాండ్ల, తెలుకల సంఘం అధ్యక్షురాలు విశాలాక్షి అన్నారు. మంగళవారం మండలంలోని ఎర్రవరంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెబిలి ఈశ్వరరావు, కొసనం సత్యనారాయణ, దండు సూరిబాబు, పారేపల్లి సాయి ఉన్నారు.

వాలంటీర్లకు అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి -కరప

వాలంటీర్లకు ప్రభుత్వం అండగా ఉందని ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వాలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లపై పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సరైనవి కావని కన్నబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు, జెడ్‌పిటిసి వై.సుబ్బారావు, సర్పంచ్ సాదే ఆశాజ్యోతి కుమార్, ఎంపిడిఒ కె.అప్పారావు, తాహశీల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు, ఎంఇఒ బుల్లి కృష్ణవేణి, ఎంఇఒ టివివి.సత్యనారాయణ, పంచాయతీరాజ్ జెఇ శైలజ పాల్గొన్నారు.

కూలీలకు గుర్తింపు కార్డుల పంపిణీ

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని బలరామపురంలో మంగళవారం ఉపాధి హామీ కూలీలకు ఉపాధి హామీ ఇంజనీరింగ్ అధికారి బాలకష్ణ క్షేత్ర సహాయకులు ఎం.లోవలక్ష్మి గుర్తింపు కార్డులను అందజేశారు.

ఫొటోగ్రాఫర్స్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కాకినాడ కార్పొరేషన్

జగన్నాధపురం ఫోటోగ్రాఫర్ అండ్ వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం భానుగుడి సెంటర్ సోము ప్రసాద్ కళ్యాణ మండపంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షునిగా పిల్లా కళ్యాణ్, సెక్రటరీగా కొప్పాడి సతీష్, ట్రెజరర్‌గా యాళ్ల రాజా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చినబాబు, కూడా చైర్మన్ దీప్తి, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, హాజరయ్యారు.

యానాం వార్తలు


దీక్షలు చేపట్టిన ఉద్యోగులు

సమస్యలు పరిష్కరించాలని దీక్ష

ప్రజాశక్తి - యానాం

యానాం కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్‌లో పని చేస్తున్న సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో సిబ్బంది మాట్లాడుతూ కో ఆపరేటివ్ సంస్థ తమకు 30 నెలలుగా బకాయి జీతాలు చెల్లించలేదని, దాని కారణంగా తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతకాలంగా అధికారులు, నాయకులు వేతనాలు అందిస్తామంటూ మాటలు మాత్రమే చెప్పుకుంటూ వచ్చారని వేతనాలు మాత్రం అందించలేదన్నారు. తక్షణమే తమకు వేతనాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఇపిఎఫ్ తక్షణమే కట్టాలని, ఇఎస్ఐ సదుపాయం కల్పించాలని, లిక్కర్ స్కామ్ నిందితులపై చర్యలు చేపట్టి విచారణ అనంతరం వచ్చిన సోమ్మును రికవరీ చేయాలని కోరారు. యథావిధిగా రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులు, బియ్యాన్ని అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కోఆపరేటివ్ స్టోర్స్ సేల్స్ మ్యాన్స్‌కు హెల్పర్లుగా పని చేస్తున్న వారికి తక్షణమే గుర్తింపు కల్పించాలని, తమ డిమాండ్ల పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని దీక్షా శిబిరం వద్ద సిబ్బంది మాట్లాడారు. యానాం ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు చెల్లి గోపీనాథ్ దీక్ష శిబిరం వద్ద సిబ్బందికి మద్దతు ప్రకటించారు. వారి డిమాండ్లు పరిష్కరించే వరకు ఎంప్లాయిస్ యూనియన్ సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.



అవగాహన కల్పిస్తున్న వాలంటీర్లు

మెరి లైఫ్‌పై అవగాహన

ప్రజాశక్తి - యానాం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెరి లైఫ్ కార్యక్రమాలలో భాగంగా స్థానిక ఎస్ఆర్‌కె ఆర్ట్స్ కళాశాల్లో ఎన్ఎస్ఎస్ 1, 2 ఆధ్వర్యంలో మెరి లైఫ్‌పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అనంతరం అయ్యన్న నగర్, కురసంపేట తదితర గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జెవి.సుధాకర్, వరుగు భాస్కర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సి.నరేష్, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - యానాం

ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు వరదలు ఉధృతంగా ఉన్న నేపథ్యంలో యానాం ప్రాంత ప్రజలు, తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు. ఇప్పటికే ఉత్తర భారత దేశంలో భారీ వర్షాలు, వరదలు సంభవిస్తున్నాయన్నారు. మహారాష్ట్ర ప్రాంతాల్లో సైతం కొద్ది రోజులుగా భారీ వర్షాలు నమోదు అవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో గోదావరి నది ప్రవాహం సైతం పెరుగుతుందని ముందస్తుగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. యానాంలో రెవెన్యూ, ప్రజా పనుల శాఖ, మున్సిపాలిటి, పోలీస్ శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

నిత్యావసరాలు, గుడ్లు పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రామచంద్రపురం మండలంలోని వెంకటాయపాలెం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు, కోడిగుడ్లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ యల్లమిల్లి కుమారి అధ్యక్షతన జరిగిన పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు మేర్నిడి వేంకటేశ్వరరావు, ఎపి ఐడిసి డైరెక్టర్ వాసంసెట్టి శ్యామ్, పశుసంవర్ధక శాఖ ఎడి రామకష్ణ, మండల పశు వైద్యాధికారి మేడిశెట్టి కృష్ణార్జున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా ఇయు విర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఎంప్లాయీస్ యూనియన్ ఏర్పడి 72 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏలేశ్వరం డిపోలో కార్మికులు ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ సీనియర్ నాయకుడు ఎస్ఎస్.నారాయణ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. 1952లో యూనియన్ ఏర్పడి కార్మిక సమస్యలు పరిష్కారానికి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి యుబిఎం కుమార్, అధ్యక్షుడు నాని బాబు, గ్యారేజ్ కార్యదర్శి జిఎస్ చలం, సిసిఎస్ డెలికేట్ వి.నల్లయ్య, ఎన్‌వి.రావు, తిరుమల జిఎస్, టిజెపి ం

ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షునిగా వర్మ

ప్రజాశక్తి - తాళ్లరేవు

సత్య సాయి హైస్కూల్ అధినేత పిఎస్.వర్మ తాళ్లరేవు మండల ప్రైవేట్ స్కూల్స్ సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. మంగళవారం తాళ్లరేవులో జరిగిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ మేరకు అధ్యక్షునిగా వర్మ, కార్యదర్శిగా పటవల సాయి తేజ స్కూల్‌కు చెందిన బోనం శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షునిగా ధూళిపూడి చంద్రశేఖర్‌ను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

బాండ్ సర్టిఫికేషన్ కోసం స్థలాల పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ రావిరాల మహేష్ మంగళవారం బాండ్ సర్టిఫికేషన్ మంజూరు చేయడం కోసం వివేకానంద స్థలాన్ని, మసీదు సెంటర్ వెనక స్థలాన్ని, 20 వార్డు మహాలక్ష్మి నగర్ డెంటల్ కాలేజ్ వద్ద సర్వే బౌండ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా టిడిఆర్ ఇవ్వడం కోసం పలు స్థలాలను పరిశీలించినట్టు చెప్పారు. ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పని చేస్తూ ముందుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డిసిపి కె.హరిదాసు, సర్వేయర్ సీతారామ ఆచార్య, ఎసిపి కెవి నాగశాస్త్రులు, టిసిపి రామ్మోహన్, ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


గురుపూజోత్సవంలో పాల్గొన్న శిష్యులు

ఘనంగా గురుపూజోత్సవం

ప్రజాశక్తి-తాళ్లరేవు

గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరంగనాయకపురంలోని నిర్మలానంద చింతనాచార్యులు 11వ వార్షిక ఆరాధన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గురువులను సత్కరించారు. గ్రామానికి చెందిన ఆకుల వెంకటేశ్వర్లు ఇంటిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బొబ్బిశెట్టి జగపతి ఆచార్యుల శిష్యులు, దంతులూరి జగన్నాథరాజు శిష్యులు, సుంకర రామారావు శిష్యులు, చింతనాచార్యులు ఆకుల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు కృష్ణమూర్తి, నిర్మలానంద కొపనాతి, బాలకృష్ణ, నిర్మలాంబ రాజయోగి రాము మాతాజీ, లోకేష్ ఆచార్యులు పాల్గొన్నారు.